మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నిపుణ — Guide to Excellence
పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 8.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 224 ‖ వెల (Price) రూ.6.50 | భీష్మ ఏకాదశి

శనివారం, సూర్యోదయం: 6-46, సూర్యాస్తమయం: 6-15. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 8-15 వరకు. నక్షత్రం: మృగశిర సాయంత్రం 6-07 వరకు. వర్జ్యం: రాత్రి 2-25 నుంచి తెల్లవారుజామున 4-00 వరకు. రాహుకాలం: ఉదయం 9-38 నుంచి ఉదయం 11-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-46 నుంచి ఉదయం 8-18 వరకు. అమృతకాలం: ఉదయం 9-30 నుంచి ఉదయం 11-04 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


• లగచర్లలో పోలీస్ యాక్షన్

## ఒక ఊరు.. వందలాది పోలీసులు!

• భూమిపుత్రుల రియాక్షన్



### లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండాల్లో భారీ పోలీసు బందోబస్తు

భూ సేకరణ కోసం నిర్బంధ సర్వే › 2

భూమినే నమ్ముకొని బతుకుతున్న లగచర్ల గిరిజన రైతుల గుండెల్లో మళ్లీ దడ మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ పరిధిలోని లగచర్ల, రోటిబండతండా, పులిచర్లకుంట తండాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు పేరిట 110 ఎకరాల భూ సేకరణ కోసం దాదాపు 400 మంది పోలీసులను ప్రభుత్వం మోహరించింది. ఖాకీల పదఘట్టనల నడుమ అధికారులు శుక్రవారం డిజిటల్ సర్వే మొదలుపెట్టగా చావనైనా చస్తాంగాని భూములను మాత్రం ఇచ్చేది లేదని రైతులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనకు దిగారు.



## బడుగులను దొంగదెబ్బ తీసిన కాంగ్రెస్

# బీసీ గొంతుక బీఆర్ఎస్సే



*శుక్రవారం అందుబాటులో ఉన్న బీసీ నేతలతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఇంట్లో భేటీ అయిన కేటీఆర్, చిత్రంలో మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల, జోగు రామన్న, ఎమ్మెల్యే వివేకానంద*

- 42% రిజర్వేషన్ల సాధనకు కార్యాచరణ
- రాజ్యాంగ సవరణ కోసం పోరాడుతాం
- కులగణన పేరిట కాంగ్రెస్ సర్కార్ కుట్ర
- బీసీల జనాభా 5 శాతం ఎట్ల తగ్గింది?
- 22 లక్షల మందిని మాయం చేసింద్రు
- కామారెడ్డి డిక్లరేషన్‌కు మంగళం పాడింద్రు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- శంభీపూర్ రాజు నివాసంలో సమావేశం
- అందుబాటులో ఉన్న బీసీ నేతలతో చర్చలు
- తెలంగాణభవన్‌లో రేపు బీసీ నేతలతో భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ పునర్నిర్మాణంలో బహుజనులను అన్నిరంగాల్లో నిలబెట్టేందుకు బీఆర్ఎస్ శక్తివంచన లేకుండా కృషిచేసిందని, బడుగుల కోసం నిలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇవ్వడమే కాకుండా కులవృత్తులను కేసీఆర్ ప్రోత్సహించారని, మార్కెట్ కమిటీలు మొదలు చివరకు మద్యం షాపుల్లో కూడా రిజర్వేషన్లు పెట్టి బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పైకి తెచ్చే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. తెలంగాణలో గడిచిన పదేండ్లలో జరిగిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ నేతలకు ప్రాధాన్యం ఇచ్చి, వారి రాజకీయ ఎదుగుదలకు పాటుపడ్డారని చెప్పారు. శుక్రవారం సిరిసిల్ల › 10వ పేజీలో

### వినతులన్నీ బుట్టదాఖలే!

- 2011 జనాభా లెక్కలు వద్దని 8 వేల వినతులు
- ఏకసభ్య కమిషన్‌కూ దళితసంఘాల విజ్ఞప్తులు
- అయినా ఆ లెక్కల ఆధారంగానే వర్గీకరణ
- సర్కారు తీరుపై దళితనేతల ఆగ్రహం › 10
- కులగణన ఎందుకు చేశారంటూ మండిపాటు

### ఉపకులాల లెక్కల్లేనట్టే!

- పబ్లిక్ డొమైన్‌లో పెట్టని సర్కార్ › 10
- ఇప్పటికే బీసీ, ఎస్సీ వర్గాల ఆగ్రహం
- కులాలవారీ లెక్కలిస్తే తప్పని వ్యతిరేకత
- వివరాల వెల్లడికి జంకుతున్న సర్కారు

## కీలక మంత్రి అసంతృప్తి

- అనుకున్నదొక్కటి.. అయినది మరొకటి
- సర్వేతో బీసీలను సంతృప్తి పరచలేకపోయినం
- సానుకూల అంశం ప్రతికూలంగా మారింది
- అధిష్ఠానానికి వివరించిన సీనియర్ మంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): కులగణనతో బీసీల మన్నన పొందాలన్న ప్రయత్నం బెడిసికొట్టిందని, బీసీల జనాభా నివేదికపై వెనుకబడిన వర్గాలు ప్రభుత్వం పట్ల సంతృప్తిగా లేరని ఓ సీనియర్ మంత్రి కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. కులగణన సర్వేతో ప్రజలను సంతృప్తిపరచలేకపోగా మరిన్ని అనుమానాలను పెంచినట్టయిందని ఆయన అధిష్ఠానానికి వివరించినట్టు సమాచారం. బీసీల్లోకి సానుకూలంగా వెళ్లాల్సిన అంశం ప్రతికూలంగా › 3వ పేజీలో

## దరఖాస్తులు మళ్లీ..మళ్లీ

- రేషన్ కార్డుల కోసం ముచ్చటగా మూడోసారి
- మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ
- మీ సేవ కమిషనర్‌కు సివిల్ సప్లై అధికారి లేఖ
- ఇప్పటికే ప్రజాపాలన, గ్రామసభల్లో దరఖాస్తు
- మళ్లీ ఇప్పుడు ఎందుకని ప్రజల అయోమయం › 11
- గ్రామసభల్లో ఎంపికైనా మళ్లీ అర్జీ పెట్టుకోవాలా?

## 'పాలమూరు'కు జాతీయహోదా ఇవ్వలేం

సాంకేతిక, ఆర్థిక మదింపు చేయకుండా సాధ్యం కాదు
పార్లమెంట్‌లో తేల్చి చెప్పిన కేంద్రం › 14

# విస్తరణ లేనట్టే!

ఏడాది దాటినా పూర్తిస్థాయి క్యాబినెట్ ఏర్పడని వైనం

- నేను ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదు
- పీసీసీ కమిటీలపై రెండ్రోజుల్లో ప్రకటన వస్తుంది
- నేను రాహుల్ అపాయింట్‌మెంట్ అడగలేదు
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్
- ముఖ్యమంత్రి మాటలతో ఎమ్మెల్యేల్లో నైరాశ్యం
- ఎదురుచూపులు ఇంకెన్నాళ్లంటూ అసంతృప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో ఉండబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. దీనిపై పార్టీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రివర్గంలో ఎవరికి అవకాశం ఇవ్వాలనేది పూర్తిగా అధిష్ఠానం నిర్ణయమేనని, తాను ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదని చెప్పారు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారం › 11వ పేజీలో

### టీ కాంగ్రెస్.. లైట్ తీస్కో

సీఎం రేవంత్‌కు నో అపాయింట్‌మెంట్!
జార్ఖండ్ ఎమ్మెల్యేలకు రాహుల్ రెడ్‌కార్పెట్ › 11

### ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక ఏకపక్షం

సీనియర్ మంత్రి ఫిర్యాదు › 11

### ఎవరి కుంపటి వారిదే

అధిష్ఠానంతో విడివిడిగా భేటీ
పీసీసీ కూర్పుపై కసరత్తు › 11






### ఇప్పటికి రాలిన మట్టిపూలు 421

దిగుబడి రాక.. అప్పులు తీర్చలేక
## కౌలురైతు ఆత్మహత్య


కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్‌లో ఘటన › 12

## నా కడుపుకొడితే మీకేమొచ్చింది!



*'ఏయ్.. రేవంత్‌రెడ్డీ.. నీకు అమ్మ, అక్క, చెల్లె ఉంటే నాలాంటోళ్లకు అన్యాయం జరగొద్దు. నీ ప్రభుత్వంతోనే మా పేదోళ్లకు కష్టాలొచ్చినయ్. నా పాలకేంద్రాన్ని నాశనం చేసింద్రు. నేనేమన్న అక్రమ దందాలు చేస్తున్ననా? కాంగ్రెస్‌కు ఏం అన్యాయం చేసినమని కూలగొట్టింద్రు? 20 ఏండ్ల నుంచి కాంగ్రెస్‌లనే ఉంటున్నందుకా ఈ శిక్ష. నీకు నీతి, నిజాయితీ ఉంటే ఎట్ల కూలదోసినవో అట్ల మళ్లీ కట్టించి ఇయ్యి. లేకుంటే నీ పార్టీ నాశనమైతది.* › 2

*- శుక్రవారం ఉప్పల్ చిలుకానగర్‌లోని తన పాలకేంద్రాన్ని బుల్డోజర్‌తో కూలగొట్టిన సర్కార్‌పై బాధితురాలు రాధికాగౌడ్ ఆక్రోశం*



# దివాలాకోరు ఎత్తుగడ

బీఆర్ఎస్‌ను బద్నాం చేయబోయి కాంగ్రెస్ సర్కారు బొక్కబోర్లా

డామిట్ కథ అడ్డం తిరిగింది!!



- కేసీఆర్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందంటూ చాటింపు
- వ్యాపారులు, పెట్టుబడిదారులకు రాష్ట్రంపై సడలిన నమ్మకం
- ఏడాదిలోనే రూ.30 వేల కోట్లకుపైగా తెలంగాణకు నష్టం
- భవిష్యత్తు అగమ్యగోచరమేనని కాంగ్రెస్ సీనియర్ల ఆందోళన
- బీఆర్ఎస్ హయాంలో ఏటా 14 వేల కోట్లు పెరిగిన ఆదాయం
- ఏడాది కాంగ్రెస్ పాలనలో రూ.16 వేల కోట్ల వరకు తగ్గుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్రం దివాలా తీసిందని స్వయంగా ముఖ్యమంత్రే పేర్కొనడం రాక్షసానందానికి ప్రతీక. రాష్ట్ర ప్రగతిని, అభివృద్ధిని కాంక్షించే ఏ ప్రభుత్వమూ ఇంత బాధ్యతారాహిత్యంగా ఉండకూడదు. దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం బాగున్నదనే చెప్పాలి. లేదంటే రాష్ట్ర పరపతి దెబ్బతింటుంది, పెట్టుబడిదారులకు నమ్మకం పోతుంది' – నిరుడు మే నెలలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి. ఇప్పుడు అవే నిజమయ్యాయి. స్వయంగా ప్రభుత్వమే అంగీకరించింది. అది కూడా › 12వ పేజీలో